మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# ఏసుక్రీస్తు శాంతికి చిహ్నం

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని సుఖ సంతోషాలకు నిలయమన్నారు. ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుచరించి శాంతి మార్గంలో పయనించాలని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంబి వార్కంటిన్ మెమోరియల్ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ కాపరి, సంఘు పెద్దలతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో అసమానతలు అశాంతికి క్రీస్తు పరిష్కార మార్గం చూపించారన్నారు. సమానత్వం, శాంతి స్థాపన కోసం, ఏసుక్రీస్తు జీవితాంతం క్రీస్తు మానవాళికి ఇచ్చిన అద్భుత సందేశాలను మననం చేసుకుంటూ ముందుకు సాగడమే క్రిస్మస్ పండుగ పరమార్థమని ఆయన పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. అదే విధంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకం చేసేవన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ఎజాజ్,రవి, పాస్టర్ రెవరెండ్ జేబీ రాజు,ఎంబి సంఘం చైర్మన్ జోహన్నా విల్సన్, వైస్ చైర్మన్ స్టీవెన్ సన్, సెక్రటరీ రామస్వామి వైస్ సెక్రటరీ జగదీష్, ఇజ్రాయిల్ , పోలే ప్రేమ్, ప్రభాకర్, ఇంజమూరి రాజు, విజయ్ కుమార్,బొల్లె రాజు,యూత్ చైర్మన్ నేరటి రవి, యూత్ వైస్ చైర్మన్ జ్యోతి ప్రసాద్, ట్రెజరర్ నందు, చింటూ, జాయ్, ఆనంద్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో ముందుంచాలి

◆ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

◆ ఎమ్మెల్యేను కలిసిన నూతన గెజిటెడ్ ఉద్యోగ సంఘం సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 25 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలి అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ నూతన కార్యవర్గం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేనిమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేకి నూతనంగా ఎన్నికైన గెజిటెడ్ ఆఫీసర్స్ కార్యవర్గ సభ్యులను రాష్ట్ర తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఉపాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ గౌడ్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్‌గా ఎన్నికైన వారు ఏ రంగంలో ఉన్నవారు ఆ రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు కృషి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్ ను మొదటి స్థానంలో ఉంచే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. అందరం కలిసి కట్టుగా శ్రమిస్తే రానున్న నాలుగు సంవత్సరాలలో అన్నింటిలో మన మహబూబ్‌నగర్ మొదటి స్థానంలో నిలపడం సాధ్యం అవుతుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్. విజయ్ కుమార్, ఉపాధ్యక్షురాలు కె. సంధ్య, కార్యదర్శి కె. వరప్రసాద్, అదనపు కార్యదర్శి జాకీర్, ఆఫీస్ కార్యదర్శి జగన్ మోహన్, సభ్యులు ఆర్. రవింధర్, మురళీధర్, శ్రీను గౌడ్, నాగరాజు, చంద్రకళ, గంగాధర్, రాష్ట్ర సభ్యులు బక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన నూతన గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం సభ్యులు

# వాజ్‌పేయి సేవలు మరువలేనివి

● బీజేపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

● సమదీపని ఆవాసం ఆవరణలో మొక్కలు నాటిన ఎంపీ డికె అరుణ



వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ డీకే అరుణ, జిల్లా అధ్యక్షుడు, నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు25 ప్రభాతవార్త:** భరత జాతి గర్వించదగిన నేత రాజనీతిజ్ఞుడు మన మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి అని మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయి శతజయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపి అరుణ మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి ప్రధానిగా అటల్ బిహారి వాజ్‌పేయి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన దూర దృష్టితో తీసుకొచ్చిన సంస్కరణలే ఈరోజు దేశ ప్రగతికి పునాదులుగా ఉన్నాయని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో ప్రధాని మోదీ పాలనలో ఈ దేశం ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని గుర్తు చేశారు. కార్య క్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు పద్మజారెడ్డి, పాండు రంగారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

**పాలమూరు పట్టణం తిరుమల హిల్స్‌లో...**

భారత్‌రత్న అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు పట్టణం తిరుమల హిల్స్ లోని శ్రీ త్రినేత్ర దశభుజా వీరంజనేయ స్వామి దేవస్థానంలో బీజేపీ సోషల్ మీడియా రాష్ట్ర జాయింట్ కన్వీనర్ మఠం మయుర్నాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని నంద గోకులం గోశాలలో గోవులకు పండ్లు,దాన వేసి సేవ చేసుకున్నారు. ఈ సందర్భంగా మఠం మయుర్నాథ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, నిజమైన తొలి కాంగ్రెసేతర ప్రధాని, ధైర్యంగా పోఖ్రాన్ అణుపరిక్షలు జరిపిన ధీశాలి, కార్గిల్ యుద్ధంతో పాక్ పీచమణచిన పరాక్రమశాలి, స్వర్ణచతుర్భుజి రూపశిల్పి, తొలిసారి ఐక్య రాజ్యసమితిలో హిందీలో ప్రసంగించి భారతీయ ఖ్యాతి ఎలుగెత్తిచాటిన మహానుభావుడు, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇలాంటి దేవాలయాల అభివృద్ధి తో సనాతన ధర్మం విశ్వవ్యాప్తం అవుతోంది అని అన్నారు. కార్యక్రమంలో శరత్, రాజశేఖర్ రెడ్డి, హరనాథ్, మనోహర్ గౌడ్, బస్వరాజ్, రఘు పాల్గొన్నారు.

# 338 మంది అయ్యప్ప స్వాముల రక్తదానం

● 18 ఏళ్లుగా కొనసాగుతున్న కార్యక్రమం



రక్తదానం చేస్తున్న స్వాములు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 25 ప్రభాతవార్త:** అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని అయ్యప్ప కొండ పై నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం అయ్యప్ప కొండ పై నిర్వహించిన మెగా రక్త దాన శిబిరం విజయవంతమైంది. మెగా రక్తదాన శిబిరాన్ని న్యాయ వాది వి.మనోహర్ రెడ్డి, అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షులు సి.ఆర్.భగవంత రావులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లడుతూ రక్త దానం మహా గొప్ప దానమని అన్నారు.ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణ దాతలుగా నిలువాలని కోరారు. అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మెగా రక్తదాన శిబిరంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెడ్ క్రాస్ ఛైర్మెన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ రక్త దానం అవశ్యకతను వివరించారు. అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షులు సి. ఆర్. భగవంతు రావు, కార్యదర్శి పంబ రాజు, కోశాధికారి మాల్యాద్రి రెడ్డి, నారాయణ, శరత్‌ల నేతృత్వంలో అయ్యప్ప స్వామి భక్తులు భారీ స్థాయిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేశారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్త దాతల కు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. గత 18 ఏళ్లుగా ప్రతి ఏటా డిసెంబర్ 25న జరిగే అయ్యప్ప స్వామి మహాపడి పూజా సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తున్న అయ్యప్ప సేవా సమాజం ప్రతినిధులను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఒక రోజులో 338 మంది భక్తులు రక్తదానం చేశారని రెడ్ క్రాస్ చైర్మెన్ లయన్ నటరాజు తెలిపారు. తలసేమియా బాధితులకు ఉచితంగా రక్తాన్ని అందించి ఆదుకున్నటా మని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ రమణయ్య, జిల్లా సభ్యులు తిరుపతి రెడ్డి, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్తలు అశ్విని చంద్రశేఖర్, కే.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీకి ప్రయత్నించిన దుండగులపై తిరగబడిన మహిళ



చోరీకి ప్రయత్నించిన దుండగులపై తిరగబడిన మహిళ

**పెబ్బేరు డిసెంబరు 25 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో బుధవారం రోజు ఉదయం ఇంటి పనులు చేసుకుంటున్న ఓ మహిళ మెడలోంచి చోరీ చేసేందుకు యత్నించగా ఆమె ప్రతి ఘటించడంతో దొంగ పారిపోయిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో జరిగింది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని చిన్న పెంటమ్మ అరటి పండ్లు, పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఎప్పటి లాగానే ఉదయం సమయంలో పండ్లు అన్ని సర్దుకొని బయలు దేరుతున్న సమయంలో మంకీ క్యాప్ పెట్టుకున్న ఓ దుండగుడు బైక్పై వచ్చి పండ్లు ఎంత ధర అని అడిగినట్లే అడిగి మెడలో ఉన్న 4 తులాల బంగారు గొలుసును గట్టిగా లాగాడు. వెంటనే తేరుకున్న ఆమె దాన్ని తెగనివ్వకుండా గట్టిగా పట్టుకుంది. వెనక్కి తిరిగేంత ఛాన్స్ ఇవ్వకున్నా దొంగ గొలుసును కొట్టేయకుండా చాకచక్యంతో ప్రతిఘటించి కేకలు వేసింది. దీంతో మనుషులు వచ్చే సరికి ఆ దొంగ అక్కడి నుంచి తుర్రుమన్నాడు. ఎలాంటి ప్రమాదం కాని, చోరీ కానీ జరగకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం ఆ నోటా ఈ నోటా పాకి వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టడంతో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి ఇంటికి వెళ్లి విచారణ చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద కాని, దుకాణాల వద్ద కాని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియ జేశారు. పోలీసులతో నిత్యం బీట్ నిర్వహిస్తామని చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**భూత్పూర్,డిసెంబరు 25,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం భూత్పూర్ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని హైదరాబాద్ నేషనల్ హై రోడ్-44లో ఓ హోటల్‌లో పనిచేసే దీప్‌మాన్ సింగ్ అలియాస్ దీపక్(45) అనే వ్యక్తి రోడ్డుపై వెళ్తుండగా హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపుకు వెళ్లే గుర్తుతెలియని వాహనం ఢీకొని తలకు,ముఖానికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. హోటల్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

# వైద్యం అందక మహిళా మృతి

● ఆందోళనకు దిగిన బంధువులు, గ్రామస్తులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** కడుపు నొప్పితో వైద్యం కోసం ఆసుపత్రికి రాగా ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యం వహించడం వల్లమహిళా మృతి చెందిందని నిరసిస్తూ బుధవారం రాత్రి మృతురాలి బంధువులు, గ్రామస్తులు రాఘవేంద్ర ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. గ్రామస్తులు తెలిపిన మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాఘవేంద్ర ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన మహిళా పట్ల వైద్యం చేయకుండా నిర్లక్ష్యం వహించడం పట్ల రాములమ్మ (25 )అనే మహిళ మృతి చెందిందని గ్రామస్తులు ఆరోపించారు. తెల్కపల్లి మండలం ఆలేరు గ్రామానికి చెందిన చెందిన రాములమ్మ (25)కు నాలుగు నెలల క్రితం ప్రసవం జరిగి పుట్టిన బిడ్డ మృతి చెందాడు. ప్రస్తుతం రాములమ్మకు కడుపునొప్పి రావడంతో రాఘవేంద్ర ఆసుపత్రికి తీసుకురాగా 2 గంటల పాటు వైద్యం చేయకుండా వైద్యులు నిర్లక్ష్యం చేయడం పట్ల ఆమె మృతి చెందినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నామ మాత్రపు వైద్యం చేస్తూ రాములమ్మ పరిస్థితి విషమించడంతో జిల్లా జనరల్ ఆస్పత్రికి పంపించారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. జిల్లా ఆసుపత్రికి తరలించిన కొద్దిసేపటికే ఆమె మృతి చెందడంతో ఆందోళన చేపడుతున్నారు. రాములమ్మ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

-క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు - ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన డాక్టర్ రెవరెండ్. విజయ్ భూషణం



క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ సోదరులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** క్రిస్టమస్ పండుగ సందర్భంగా వారం రోజుల క్రితమే చర్చిని ముస్తాబు చేశారు. గత మూడు రోజుల నుండి ప్రతిరోజు రాత్రిపూట క్రీస్తు పుట్టుకను గురించి పాటల ద్వారా ఇంటింటికి తిరుగుతూ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా చర్చిలో దేవాది దేవున్ని పాటల ద్వారా మహిమ పరిచారు. దేవుని వాక్యపదేశము చేయడానికి ముఖ్య ప్రసంగీకులుగా హైదరాబాదు నుండి డాక్టర్ రెవరెండ్, విజయ్ భూషణంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 120 ఏళ్ల చరిత్ర గల ఈ ఎంబీ చర్చిలో వాక్యోపదేశం చేయడము దేవాది దేవుని కృప మాత్రమే అని అన్నారు. చర్చికి విచ్చేసిన క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రిస్టమస్ అంటేజగత్ రక్షకుడుఉదయించుట, క్రీస్తును ఆరాధించడమన్నారు. ప్రతి ఒక్క క్రైస్తవుడు లోకానుసారమైన వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా, భయ భక్తులతో ప్రభువైన క్రీస్తును ఆరాధించాలన్నారు. తన తండ్రిఆజ్ఞ మేరకు ప్రభువైన క్రీస్తు ఈ లోకంలోని ప్రజలందరి పాపపరిహారార్థ నిమిత్తమై ఈ భూమిపైకి వచ్చారని అన్నారు. అనంతరం క్రిస్టమస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి చైర్మన్ శి.సంపత్ కుమార్, సెక్రటరీ విజయ్ కుమార్, సంఘ పెద్దలు బీఎస్. ఏలియా, కేఎస్ జోసెఫ్, నతానియల్, బెంజమెన్, యవ్వనస్తులు, క్రైస్తవ సోదర, సోదరీమణులు సుమారు 500 మంది పాల్గొన్నారు.



దేవుని ఉపదేశం చేస్తున్న ఫాస్టర్ డాక్టర్ రెవరెండ్

**నారాయణపేట టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంతో బాటు ఆయా మండల కేంద్రంతో పాటు, గ్రామాల్లోని చర్చిలలో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రేమను పంచడం తోటి వారిని ప్రేమించడం వంటి ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళి ఆచరణీయమన్నారు. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్వీట్లు పంచారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలకు ప్రత్యేక అలంకరణలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసు క్రీస్తు బోధనలు ఆచరణీయం

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ● క్రిస్టియన్‌పల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఏసు క్రీస్తు బోధనలు ఆచరణీయం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణం, క్రిష్టియన్‌పల్లి బెత్లెహేమ్ యంబి చర్చిలో జరిగిన క్రిస్మస్ పండుగ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు చూపిన మార్గంలో మనం పయనించాలని క్రీస్తు బోధనలు భావితరాలకు అందించాలి అని ఆయన చెప్పారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయన క్రిస్మస్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రెవ.ఆర్ వరప్రసాద్, బ్రదర్ ప్రేమ్ కుమార్, శాంసన్,రాజు, బ్రదర్ అబ్రహం ,శరత్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, టిపిసిసిప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

# తెలుగు డైరీలను ముద్రించడం అభినందనీయం

ప్రముఖ సినీ సంగీత దర్శకుడు యం.యం. కీరవాణి



శక్తిపీఠం డైరీని కొనుగోలు చేస్తున్న ఎంఎం కీరవాణి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** తెలుగు డైరీలను ముద్రించడం అభినందనీయమని ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి అన్నారు. హైదరాబాద్ బుక్‌ఫేర్ లో పేట శక్తిపీఠం తరఫున ఏర్పాటు చేసిన స్టాల్ ను బుధవారం సినీ సంగీత దర్శకులు యం.యం.కీరవాణి సందర్శించారు. శక్తి పీఠం ఆధ్వర్యములో ముద్రింపబడిన నూతన సంవత్సర తెలుగు డైరీలను ఆయన శక్తి పీఠం స్టాల్‌లో కొనుగోలు చేయడం జరిగింది. మన సంస్కృతీ సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా తిథులతో ,పంచాంగ వివరాలు ,మన హిందూ పండుగల వివరాలతో కూడిన తెలుగు డైరీని ముద్రించడం అభినందనీయమని ఆయన స్టాల్ నిర్వాహకులను అభినందించడం జరిగింది.

# నిజాయితీ చాటుకున్న బస్సు డ్రైవర్

**బిజినేపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఓ ప్రయాణికురాలు ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన సెల్ ఫోన్ తిరిగి అందించి ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిజాయితీ చాటుకున్నారు. కొల్లాపూర్ నుండి నాగర్‌కర్నూల్ ప్రయాణిస్తున్న చంద్రకల్ గ్రామానికి చెందిన రోజా తన సెల్ ఫోన్ మర్చిపోవడంతో బస్సు డ్రైవర్ ఊరుకొండ సత్యం నిజాయితీ చాటుకొని తిరిగి అప్పజెప్పాడు. గతంలో సైతం ముగ్గరి సెల్ ఫోన్లు బస్సులో మర్చిపోవడంతో తిరిగి ప్రయాణికులకుఅప్పజెప్పి చిత్తశుద్ధి,అంకితభావానికి నిజమైన అర్థం అంటూ అభినందించారు. ప్రజా రవాణా అనేది మన ప్రజలకుజీవనాధారం. ఇలాంటి సంఘటనలు ప్రయాణి కులు, సర్వీస్ ప్రొవైడర్ల మధ్యనమ్మకాన్ని బలపరుస్తాయని తోటి ఉద్యోగులు ఐలమోని విజయ్ కుమార్, హేమాద్రి, అభినందించారు.



సెల్ ఫోన్ అందజేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

# ఏసుక్రీస్తు బోధనలు భావితరాలకు ఆదర్శం

◆ మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**అమరచింత డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు బోధనలు భావితరాలకు ఆదర్శంగా నిలిచా యని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం అమరచింత మండల కేంద్రం లోని ఎంబి చర్చిలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలకు హాజరై ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ఆయనను ఎంబి చర్చి నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మఖ్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ఏసుక్రీస్తు బోధనలు మానవులు స్వార్ధరహిత సమాజంలో జీవనం కొనసాగించాలని ఆయన అన్నారు. మాన వులు తప్పు చేసిన వారిని క్షమించే గుణదయగల ఏసు బోధనలు ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఏసుక్రీస్తు బోధనాల స్ఫూర్తితో మనమందరం ఎలాంటి స్వార్థం లేకుండా కలిసి కట్టుగా ఉండాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని అలాగే ఇందిరమ్మ ఇండ్లు గతంలో లబ్ధి పొందిన వారికి అప్పు కట్టాలని నోటీసులు ఇచ్చారని ప్రభుత్వంతో మాట్లాడి ఇందిరమ్మ లబ్ధి పొందిన లబ్ధిదారులకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అమరచింత చర్చి అభివృద్ధికి సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ప్రకాశం శ్యాం కుమార్, కౌన్సిలర్ బిఎస్ రాజకుమార్, సింధుజ వీరితోపాటు పాస్టర్లు పాల్గొన్నారు.



అమరచింత ఎం బి చర్చిలో మాట్లాడుతున్న మఖ్తల్ ఎమ్మెల్యే

# క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శం : ఎమ్మెల్యే

**చిన్నచింతకుంట, డిసెంబర్25 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శనీయమని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చిన్న చింతకుంట, ఉంద్యాల, నెల్లికొండి గ్రామాలలోని చర్చిల్లో పాల్గొని మాట్లాడారు. సర్వలోకానికి శాంతి సందేశాన్ని అందించిన మహనీయుడు ఏసుక్రీస్తు అని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజాపాలన అన్ని మతాలను సమానంగా చూస్తుందని ఆయన తెలిపారు. క్రిస్టియన్‌ల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని అన్ని వర్గాల సహకారంతోనే ప్రజా పాలనందిస్తున్నామన్నారు. క్రిస్టియన్‌మైనార్టీల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం అంకితభావం పనిచేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలం దరూ సంతోషంగా జీవించేలా క్రిస్టియన్ మత పెద్దలు ఏసుక్రీస్తును ప్రార్థించాలని ఆయన కోరారు. మండలంలోని క్రిస్టియన్లు పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంబి సీయోను చర్చిలో క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చర్చి ప్రతినిధులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, సి కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, యూత్ మండల అధ్యక్షులు రంజిత్‌రెడ్డి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ మహమూద్, గంజి బాలరాజ్, శేఖర్, ప్రతాప్, క్రిస్టియన్ మత పెద్దలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రిస్మస్ కేకును కట్ చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

# వనపర్తికి చెందిన అయిందాల ప్రశాంతికి డాక్టరేట్ పట్టా

**వనపర్తి క్రైమ్ డిసెంబరు25 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని నల్ల నరసింహారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ అయిన అయిందల ప్రశాంతికి ఉస్మానియా యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం నుంచి డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) లభించింది. హైదరాబాద్‌లోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఆర్. రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో తన పరిశోధన చేసింది. వనపర్తికి చెందిన జర్నలిస్టు ఏ ఓంకార్ కూతురు అయిందాల ప్రశాంతి కొత్తకోట పబ్లిక్ స్కూల్ నందు ప్రాథమిక విద్యను అభ్యసించింది. వనపర్తి లిటిల్ బర్డ్స్ హైస్కూల్లో పదవ తరగతి వరకు, స్కాలర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, కొట్టం తులసి రెడ్డి కళాశాలలో బీటెక్, వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంటెక్ పూర్తి చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా పొందిన ప్రశాంతిని ఆమె చదివిన విద్యాసంస్థల యజమానులు రాజవర్ధన్‌రెడ్డి, గులాం హుస్సేన్, పి జగదీశ్వర్‌లు అభినందించారు.

# బాధితులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్థిక చేయూత

**పెబ్బేరు డిసెంబరు25 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామనికి చెందిన సురేష్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామకాంగ్రెస్ నాయకులు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు మేఘన్న అభయహస్తం కింద బాధితులకు 5000 రూపాయల నగదు మృతుని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు రంగన్న యాదవ్, రామన్ గౌడ్, చంటి, రాములు నాయుడు, శ్రీనివాస్, మహాదేవయ్య, ఉమేష్‌గౌడ్, శివకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.



బాధితులకు నగదు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

◆ బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి

**అయిజ డిసెంబరు 25 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరి ప్రాణాన్ని రక్షించి ప్రాణదాతలు కావాలని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్ర రెడ్డి పిలుపుని చ్చారు. బుధవారం అయిజ పట్టణంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి శతజయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో, మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు సంవత్సరం పొడవునా ఇలాంటి ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు జరుపు కుంటామన్నారు. ఇందులో భాగంగానే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని రక్తం డొనేట్ చేయడానికి జిల్లాలో నలుమూలలనుంచి, పెద్ద ఎత్తున ప్రజలుకదిలి రావడం జరిగిందని తెలిపారు. ఇందులో ముఖ్యంగా యువకులు పట్టణవాసులు వచ్చి 150 యూనిట్లకు పైగా రక్తదానం చేయడం చాలా ఆనందించదగ్గ విషయమన్నారు. అనం తరం రక్తదానంచేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలోరెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఎండి తహేర్, బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కేకేరెడ్డి, జిల్లా అధికార గొంగోల్లా ఈశ్వర్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు భీమ్సేన్ రావు, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శులు కంపాటి భగత్‌రెడ్డి, ప్రదీప్ స్వామి, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌యాదవ్, పట్టణఉపాధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, పట్టణవడ్డేపల్లి అధ్యక్షులునరసింహులు, మనపాడు అధ్యక్షులుమురళి, ఇటిక్యాల ఇటిక్యాల అధ్యక్షులు అబ్దుల్లా, ఎర్రవల్లి అధ్యక్షులు జగదీష్‌రెడ్డి, అలంపూర్ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి వేణు గోపాల్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, లక్ష్మణ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**బిజినేపల్లి, డిసెంబరు25 ప్రభాతవార్త:** వడ్డేమాన్ గ్రామంలో తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన కమలభాయ్ మృతి చెందడంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. శెట్టి రాజేష్, విష్ణు వర్ధన్ రెడ్డి ఐదువేల ఆర్థిక సాయం అందించి కుటుంబానికి భరోసా కల్పించారు. భవిష్యత్తులో తమ నుండి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్కొండ వెంకటేష్ గుంటి భాస్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన బాలుడు.. నీటి గుంతలో పడి మృతి

**చిన్నచింతకుంట, డిసెంబరు25 ప్రభాతవార్త:** మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన ఆరు సంవత్సరాల బాలుడు వడ్డే అఖిల్ అదృష్టమయ్యాడని మంగళవారం కేసు నమోదు కాగా బుధవారం అదృశ్యమైన బాలుడు గ్రామ సమీపంలోని రాములవారి గుట్ట నీటి గుంతలో పడి అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ మృతిపై బాలుని తండ్రి వడ్డే దశరథ్ మా కుమారుడు ఇంటి వద్ద ఆడుకుంటూ చాలాదూరంలో ఉన్ననీటిగుంతలో పడిచనిపోవడం అనుమానం వ్యక్తం చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు బాలుని మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. బాలుని తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



మృతి చెందిన బాలుడు వడ్డె అఖిల్ (ఫైల్)

# కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల

అడవిఅజిలాపురం, చౌదర్‌పల్లి లిఫ్ట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది : దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి

**దేవరకద్ర, డిసెంబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని అడవి అజిలాపురం, చౌదర్‌పల్లి లిఫ్ట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూదన్‌రెడ్డి అన్నారు. జిల్లాలోని భారీనీటిపారుదల ప్రాజెక్టు నుండి బుదవారం ఆయకట్టుకు ఎమ్మెల్యే మదుసూదన్‌రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రావిటీ కాలువల ద్వారా నీటిని తీసుకవచ్చి అదనపు ఆయకట్టులోని చాలా గ్రామాలకు సాగునీటిని అందిస్తున్నామన్నారు. గ్రావిటీ కాలువలు ఒక్కటేకాకుండా దేవరకద్ర మండలంలోని అడవిఅజిలాపురం, చౌదర్‌పల్లి లిఫ్ట్‌ల ఏర్పాటుకు ఇదివరకే ప్రతిపాదనలు పంపించడంజరిగిందన్నారు. అడవి అజిలాపురం లిఫ్ట్‌నుండి అడవి అజిలా పురం, గద్దె గూడెం, వెంకటా యపల్లి గ్రామాలను సాగునీరు అందుతుందన్నారు. ఈ లిఫ్ట్ విషయంలో ముఖ్యమంత్రి, సంబందిత మంత్రి దృష్టికి తీసుకరావడంతో పాటు సంబందిత అధికారులను కలువడం జరిగిందన్నారు. ఈ విషయంలో ఇటీవల అసెంబ్లిలో మాటాడటం వల్ల అడవిఅజిలా పురం లిఫ్ట్‌కు సంబందించి ఈ నెల 24న ఆర్థిక అనుమతులు కూడ వచ్చాయని ఎమ్మెల్యే ప్రకటిచారు. త్వరలో అధికారికంగా జీఓను కూడ తీసుకవస్తామన్నారు. అలాగే చౌదర్‌పల్లి లిఫ్ట్‌ను కూడ త్వరలో ఏర్పాటు చేసి ఆగ్రామ పరిసర గ్రామాలకు సాగునీటిని అందిస్తామ న్నారు. కోయిల్‌సాగర్ నీటిని ఆయకట్టు రైతులు సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రాజెక్టు నుండి ఈ యాసంగిలో 5 విడుతలుగా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేస్తామన్నారు. కోయిల్‌సాగర్‌కు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, మాజీ యంపీపీ భారతీరెడ్డి, నాయకులు ఉమా మహేశ్వర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, కొండ గోవర్ధన్‌రెడ్డి, శివ, ఆదిహన్మంత్‌రెడ్డి, రాంపండు, వేణుగోపాల్‌రెడ్డి, అంజన్‌కుమార్‌రెడ్డి, చందూగౌడ్, గోపాల్, జమీల్, చంద్రమౌళి, జవహార్, ఫారూఖ్, భరత్‌కుమార్, ప్రేమ్‌యాద్‌లతో పాటు ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కోయిల్‌సాగర్‌నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

# విద్యారంగ అభివృద్ధిలో సమగ్ర శిక్ష ఉద్యోగులది కీలక పాత్ర

◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ◆ సమగ్ర శిక్ష ఉద్యోగ నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే

**గద్వాల డిసెంబరు 25 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ రోడ్డులో చేస్తున్నటు వంటి గత 15 రోజుల నుండి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మద్దతు తెలిపిన సంఘీభావం ప్రకటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా 20వేల మంది జిల్లాలో 455 మంది వివిధ స్థాయిలలో కాంట్రాక్టు పద్ధతిలో చేస్తున్నా సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం అధికారులుఉన్నతస్థాయి అధికారులతో కలిసి మీ సమస్యలపై మాట్లాడటం జరుగుతుంది. మీరు పని చేస్తున్న పాఠశాలలో త్వరలోనే 10వ తరగతి పరీక్షలు వస్తున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు కొంత ఇబ్బంది పరిస్థితి నిలబడుతుంది కాబట్టి దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం స్పందించేలాగా కృషి చేస్తామని తెలిపారు. గద్వాల నియోజకవర్గం కే.జీ.బీ.వీ, యు.ఆర్.ఎస్ పాఠశాలల్లో విద్యాబోధన కొనసాగకపోవడంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అన్ని విధాలుగా నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ మురళి, దౌలు, సాయి శ్యామ్‌రెడ్డి, రిజ్వాన్, నాయకులు గోవిందుధర్మనాయుడు రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, వీరేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ఏ ఉద్యోగుల దీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

# ఘనంగా ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి పడిపూజ

-ముఖ్యఅతిథిగా హాజరైన బిజ్వార్ పీఠాధిపతి ఆదిత్యపరాశ్రీస్వామి వారు

**దేవరకద్ర, డిసెంబరు25 ప్రభాతవార్త:** దేవరకద్రలోని అంబేద్కర్ నగర్‌లోని బాలుర హాస్టల్ దగ్గర బుధవారం ధర్మశాస్త్ర హరిహరిపుత్ర అయ్యప్పస్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ అయ్యప్పస్వాముల పడిపూజ కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కరణంరాజుస్వామి, కిట్టు, రాఘవేద్రరెడ్డిగురు స్వాములు, నారికేళి మున్నూరు బాల్‌రాజ్ గురుస్వామిల ఆధ్వర ంలో ఈ పూజను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. బిజ్వార్ శ్రీశ్రీశ్రీ అంబాత్రాయ క్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ ఆదిత్యపరాశ్రీస్వామి వారు ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. స్వామి వారి దివ్యఆశిస్సులతో ఈ పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో స్వామి వారిధర్మశాస్త్రను వివిధ రకాల పూలతో అలంకరించి ఈ పూజకు శ్రీకారం చుట్టారు. అనంతరం 18 పడి మెట్లను కూడ వివిధ రకాల పూలతో పాటు పండ్లతో అలంకరించి ఈ పూజను అశేష భక్తజనావళి తిలకిస్తుండగా, అయ్యప్పభక్తుల హరినామశ్చరణల మధ్య నిర్వహించారు.

**అభిషేకప్రియుడికి అభిషేకాలు:** అయ్యప్పస్వామి పూజలో తేనె, పెరుగు, పంచామృతం, కుంకుమ, పసుపు, చక్కెర, పాలు ఈ విదంగా వివిద వస్తువులతో అభిషేకప్రియుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. దీంతో శరణుఘోషతో దేవాలయం పూజా ప్రాంతం మారుమోగిపోయింది. భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. స్వామి వారి దైవగీతాలు ఆలపిస్తూ అయ్యప్పస్వాములు పూజలో లీనమై తన్మయం చెందారు. పూజా మండపాన్ని శోభాయమానంగా అలంకరించారు. దీంతో భక్తులు ఆధ్యాత్మిక ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతిని పొందారు. పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు అధికసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఘనంగా పీఠాధిపతి ఆదిత్యవరాశ్రీస్వామికి ఘనస్వాగతం:** దేవరకద్రలో బుధవారం బిజ్వార్ శ్రీశ్రీశ్రీ అంబాత్రాయ క్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ ఆదిత్యపరాశ్రీస్వామి వారికి అయ్యప్ప స్వాములు, పట్టణప్రజలు, భక్తులు, స్వామి వారిశిష్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నుండి తీగలపృకట్ట మీదుగా ఈ ఆహ్వానశోభాయాత్రను అత్యంత ఘనంగా నిర్వహించారు. శోభాయమానంగా అలంకరించిన అశ్వవాహనరథం స్వామి వారిని పూజా ప్రాంగణం వరకు స్వాగత ఆహ్వానయాత్రను నిర్వహించారు. రథంపై ఊరేగుతూ స్వామివారు భక్తులరు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా స్వామి వారిని పట్టణ ప్రజలు అడగడుగునా నీరాజనాలు పలికారు. స్వామి రథంపై వివిధ రకాలు పూలు చల్లిస్వాగతం పలికారు. పూజలో పాల్గొన్న స్వామి వారు ఆధ్మాత్మిక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూజారులు సంజీవచారి, నాగభూషణ్‌లతో పాటు అయ్యప్పస్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాలామంది స్వామి వారి ఆశిస్సులు పొంది తన్మయం చెందారు.



అయ్యప్పపడిపూజలో స్వామి వారి హారతిని చూయిస్తున్న గురుస్వామి



అశ్వవాహన స్వాగతరథంపై ఆదిత్యపరాశ్రీస్వామి వారు

# ఎనిమిదవ రోజుకు చేరిన న్యాయవాదుల దీక్ష

**గద్వాల డిసెంబరు 25 ప్రభాతవార్త:** న్యాయవాదుల డిమాండుకు రోజు రోజు ప్రజల మద్దతు పెరుగుతుంది. న్యాయ వాదుల దీక్ష కొనసాగుతున్నది. బుధవారం వారం నాటికి ఈ దీక్షలు 8 రోజుకు చేరుకున్నాయి. గట్టు కాంగ్రెస్ నాటకులు కృష్ణ ఆధ్వర్యంలో అనేక మంది ప్రజలు దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్రీనాథ్ కూడా మద్దతు ఇచ్చారు. సీనియర్ న్యాయవాదుల ఇస్మాయిల్, సుధాకర్, రాధాకృష్ణారెడ్డి, జూనియర్ న్యాయవాదులు బి నరసింహులు, తెలుగు తిరుమలేష్, జయసింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఖాజా మొయినుద్దీన్, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులుదీక్షలో కూర్చున్న న్యాయవాదులకు మద్దతు ఇచ్చారు. బార్‌అసోసియేషన్ అధ్యక్షులు రఘురామిరెడ్డి, రవిప్రకాష్ గౌడ్, శివ పియా, ఇక్బాల్ పాషా, మురళీధర్, ఖాజా మైనద్దీన్ తదితరులు ఉన్నారు. వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు ఈ నిరసన దీక్షలకు మద్దతు పలుకుతున్నాయి.

# మారుమ్రోగిన అయ్యప్ప నామస్మరణ

**చిన్నచింతకుంట, డిసెంబరు25 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని భోగం భాస్కర్ స్వగృహంలో అయ్యప్ప మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. గురు స్వాముల సమక్షంలో గణపతి పూజ, కలశ పూజను శాస్రోక్తంగా నిర్వహించారు. అయ్యప్ప భజన కీర్తనలతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డిఅయ్యప్ప మహాపడి పూజలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

# అయ్యప్ప స్వామి మహాపడి పూజకు రావుల లక్ష ఆర్థిక సహకారం



ఆలయ కమిటీ సభ్యులకు ఆర్థిక సహకారం అందిస్తున్న నందిమల్ల అశోక్

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 25 ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి దేవాలయములో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించబడే అయ్యప్ప మండల మహాపడిపూజకు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సహకారం అందించినట్లు నందిమల్ల అశోక్ తెలిపారు. రావుల చంద్రశేఖరరెడ్డి ప్రతి మండల పూజకు ఆర్థిక సహకారం అందించడమే కాకుండా దేవాలయ అభివృద్ధి కోసం ఎం.పి గా నిధులు కేటాయించారని అదేవిధంగా దేవాలయ ముఖద్వారం వారి తల్లి వెంకటలక్ష్మమ్మ పేరిట నిర్మించారని అశోక్ తెలిపారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి మొదటి నుండి గుడికి సహకారం అందిస్తున్నారని వారు ఆరోగ్యంగా ఉండాలని గురుస్వాములు, ఆలయ కమిటీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నగేష్, గట్టు వెంకన్న, ఆలయ ప్రధాన అర్చకులు రమేష్‌శర్మ, నందిమల్లఅశోక్, రంగం శ్రీను, సంద రమేష్, వెంకటేష్, పెండెమ్ శ్రీను, బాలు నాయుడు గురుస్వాములు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**దేవరకద్ర, డిసెంబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం నాగన్నపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నర్సిరెడ్డి భార్య లక్ష్మీదేవమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజల్‌రెడ్డి, శివ, నాయకు లు గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, ఆదిహనుమంత్‌రెడ్డి, అంజన్ కుమార్‌రెడ్డి, జమీల్, ఫారూక్, చందుగౌడ్ పాల్గొన్నారు.

# త్వరలో బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి

◆ బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి

**దేవరకద్ర, డిసెంబరు 25 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు దేవరకద్ర నియోజకవర్గంలోని అన్ని మండలాల శాఖలు అతి త్వరగా నూతన బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, బూతు అధ్యక్షులను నియమించుకోవాలని ఆ పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ కొండ ప్రశాంత్‌రెడ్డి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలుసమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి మండలం యొక్క అధ్యక్షులు క్రియాశీలకంగా పనిచేసే అన్ని గ్రామాల్లో బూత్ కమిటీలు ఏర్పాటు చేసి, కమిటీలకు అధ్యక్షులను నియమించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి బూతు నుండి బిజెపి పార్టీ 50శాతానికి పైగా ఓట్లను సాధించి సత్తా చాటాలన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో బిజెపి పార్టీ పటిష్టతకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలన్నారు.

# నారుమడులను పరిశీలించిన వ్యవసాయ అధికారి



రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారి నరేందర్

**మహ్మదాబాద్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** మహమ్మదాబాద్ మండల పరిధిలో ఆయా గ్రామాలలో వ్యవసాయ అధికారి నరేందర్ వరి నారుమడులను పరిశీలించారు. చలి వాతావరణం కారణంగా వస్తున్న తెగుళ్లను గురించి రైతులకు వివరించారు. చలి సమస్యను అధిగమించడానికి నారుమళ్ళపైన ఇనువ చువ్వలు/వెదురు కర్రలతో ఊతం ఇచ్చి పైన పలుచని పాలిథీన్ షీట్ లేదా పాలివువెన్ యూరియా బస్తాలతో తయారు చేసిన పట్టాలతో సాయంత్రం వేళల్లో కప్పి ఉంచి మరునటి రోజు ఉదయాన్నే తీసివేయాలి. రబీలో జింక్ లోప లక్షణాలు ఎక్కువగా కనబడతాయి. కాబట్టి లోపాన్ని జింక్ సల్ఫేట్2 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసి సవరించాలి. నారు ఆరోగ్యంగా పెరగడానికి పైపాటుగా యూరియా వేసినప్పుడు ఒక కిలో యూరియాకి, 2 గ్రా. కార్బండిజిమ్ + మాంకోజెబ్ మిశ్రమ మందును కలిపి వేసుకోవాలి. రాత్రి వేళల్లో నీరు నిండుగా ఉంచి తెల్లవారు జామునతీసివేసి క్రొత్తనీరు పెట్టాలి. అని రైతులకు సూచించారు.

# మనుధర్మ శాస్త్ర దగ్ధాన్ని అడ్డుకున్న పోలీసులు



అంబేద్కర్ యువజన సంఘం నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**మక్తల్ టౌన్, డిసెంబరు25 ప్రభాతవార్త:** అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్ర దహన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా నాయకులను ముందస్తు అరెస్టు చేసినప్పటికీ పోలీసుల అరెస్టులు నడమ మనుధర్మ శాస్త్ర దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకవడాన్ని కుల సంఘాలనాయకులు తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగవ్యవస్థలు రాజ్యాంగానికి మాత్రమే రక్షణగా ఉండాలే తప్ప మనుధర్మానికి కాదు అని కోరుతున్నామని తెలిపారు. అంబేద్కర్‌యువజన సంఘంఅధ్యక్షులు పృథ్వీ రాజ్, ఉపాధ్యక్షులు వెంకటేష్ బ్యాగరి, ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, బిఎస్పిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాకిటి ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లానాయకులు జీర్గాల్‌నాగేష్‌మాదిగ, రవికుమార్ తప్పేటి, బండారి వెంకటేష్, తల్వార్ నరేష్‌నిరంజన్ గురు, మద్దిలేటి తదితరులను అరెస్టు చేసి తదనంతరం విడుదల చేశారు.

# తమిళనాడుకు బయలుదేరిన పియు ఖోఖో జట్టు



తమిళనాడు బయలుదేరిన పియు ఖోఖో జట్టు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు25 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆల్ ఇండియా పోటీలకు పాలమూరు యూనివర్సిటీ ఖోఖో జట్టు బుధవారం పయనమైంది. పోటీలు రేపటి నుంచి ఈనెల 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బుధవారం జట్టు సభ్యులకు ట్రాక్ సూట్ పంపిణీ చేశారు. అత్యంత ప్రతిభ కనబరిచి యూనివర్సిటీకి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వాయిస్ ఛాన్సలర్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, కోకో మేనేజర్ కథలప్ప, కోచి చక్రవర్తి, ఫిజికల్ డైరెక్టర్ మొగలాల్ పాల్గొన్నారు. తమిళనాడు బయలుదేరిన జట్టు సభ్యులు: ఎస్ అశోక్ ఎన్ పురుషోత్తం పి శివకుమార్, కే శ్రీనివాసులు, ఎం కేశవులు ,ఎం ప్రవీణ్ కే శివకుమార్, ఎం.భరత్, జి కమలాకర్, బి కళ్యాణ్, టి చంద్రశేఖర్, పి.నరేందర్, జే. వంశీ, జి. భరత్ కుమార్ ఎం. రవికుమార్‌లు ఉన్నారు.

# నేడు ఫైనల్ క్రికెట్ మ్యాచ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న క్యాంప టోర్నమెంట్ చివరి దశకు చేరుకుంది. గత రెండు రోజులుగా నిర్వహించిన పోటీల్లో విజేతలు నేడు సెకౌండ్ లీగ్, క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ రెండు సెమీఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. చివరగా ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తామని మ్యాచ్ నిర్వాహకులు హౌదేకర్ నవీన్, పెద్ది సతీష్ తెలిపారు. రెండు రోజులలో గెలిచిన టీమ్స్‌నేడు చివరి మ్యాచ్ ఆడుతాయి. ఫైనల్‌లో గెలిచిన జట్టుకి మొదటి బహుమతి రూ.20వేలు, రెండవ విజేతకి రూ.10 వేలు, మాన్ ఆఫ్ ది సిరీస్ అందిస్తామని తెలిపారు. నేటి కార్యక్రమానికి రిలయన్స్ క్యాంపా సేల్స్ మేనేజర్ పిఆర్‌కే రావు, ఏరియా సేల్స్ మేనేజర్ ప్రియదర్శిని, మరియు డీఎస్పీ. బుర్రి శ్రీనివాస్‌లు హజరవుతున్నారనితెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎండి ఖాజా, సురేష్, జేడి నరేష్, కామెంటేటర్ సచిన్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

# పుట్టాన్ దొడ్డి చర్చికి ఆర్థిక సాయం

**ఇటిక్యాల డిసెంబరు 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పుటాన్‌దొడ్డి గ్రామంలో గ్రామంలో గల చర్చి అభివృద్ధి పనులకు గాను అదే గ్రామానికి చెందిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అలాగే రెండు ట్రిప్పుల 6ఇంచుల కంకరను కూడా ఇవ్వనున్నట్లు చర్చి సంఘం పెద్దలకు తెలిపారు. సాయంత్రం వేళలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనగా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతజయంతి


మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం








రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు





**కల్వకుర్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలు బుధ వారం పట్టణంలోని బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయి చిన్నతనం నుంచే దేశం ధర్మం కోసం ఆలోచించేవారని, తన జీవితం బిజెపి పార్టీకి అంకితం చేశారని, ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి అట్టడుగు వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు రోడ్లను వేయించడం, జాతీయ రహదారులకు, నదుల అనుసంధానం, ఉపాధిహామీ పథకం మరియు ప్రోక్రన్ అను పరీక్షలను ఘనత వాజ్‌పేయికి దక్కిందన్నారు. వారి ఆశయాలను అనుగుణంగా నేటి తరం పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుమొగిలి దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు బండేల రామ చంద్రారెడ్డి, కృష్ణగౌడ్, బోడ నరసింహ, నరెడ్ల శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, రాంభూపాల్‌రెడ్డి, రవిగౌడ్, బాబీదేవ్, రాజశేఖర్, పర్వతాలు, శేఖర్‌రెడ్డి, అర వింద్‌రెడ్డి, దేరంగులశివ, కిరణ్‌యాదవ్, సాయి, చింటూ పాల్గొన్నారు.

**చిన్న చింతకుంట, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** భారత రాజకీయాలలో శిఖర సమానుడు, అజాత శత్రువుగా ప్రజామన్నను పొందిన అటల్ బిహారీ వాజ్ పాయి జన్మదిన సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో వాజ్‌పాయ్ శతజయంతి వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబి రాజు మాట్లాడుతూ దేశక్షేమాన్ని కాంక్షిస్తూ, దార్శనికత గల రాజనీతిజ్ఞుడుగా పేరుగాం చిన అటల్‌జి అంటూ కొనియాడారు. భారత రాజకీయాల్లో అత్యున్నత విలువలను నెలకొల్పుతూ, ఆదర్శ నాయకుడిగా పేరుగాంచి రాజకీయ కవి, రాజ తంత్రం నేర్చిన మహనీయుడు వాజ్‌పాయ్ అని తెలిపారు. సిద్ధాంతం కోసం అంకితభావంతో పనిచేసిన అటల్ జి ఆశయాలకై పార్టీ కార్యకర్తలు అంకి తభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్ర పటం ముందు కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కురువ రమేష్, మండల అధ్యక్షులు దశరథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ రాము, నాయకులు వెంకటేశ్వరరెడ్డి ,దాసరి చంద్రుడు, మహేష్ యాదవ్, రుతు కుమార్ గౌడ్, బాలస్వామి, బాలచంద్రుడు, వికాస్ నరసింహ, సురేష్, చంద్రన్న, పోతు వెంకటేష్, దేవన్న, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ, డిసెంబరు 25 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ క్రిష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో హిందూపూర్ గాంధీ చౌక్‌లొ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి చిత్ర పటానికి బిజెపి నాయకులు పూలమాల సమర్పించి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఈ జీవితం దేహం కోసం కాదు, దేశం కోసమని తన జీవితాన్ని దేశానికి అంకితం చేసి, అజాత శత్రువుగా, ఎన్ని అవమానాలు ఎదుర్కొన్న ఏనాడూ క్రుంగి పోకుండా రెండే స్థానాలకు పరిమితంఅయినా కూడా పార్లమెం ట్‌లో అంధకారం అస్తమిస్తుంది, సూర్యుడు ఉదయిస్తాడు, కమలం వికసిస్తుంది అని చెప్పి ఈ నాటి కలలని పార్టీ పరిస్థితిని చెప్పిన గొప్ప నాయకుడు అటల్ బిహారి వాజపేయి అని వారి బాటలోనే ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ దేశ శ్రేయస్సు తన సర్వస్వము అని, దేశ ప్రజలే తన కుటుంబం అని భావించి, ప్రపంచంలో నే బీజేపీ ని అతి పెద్ద పార్టీ గా చేసారని అన్నారు. వారి బాటలోని ప్రతి నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలి అనివారిఆదర్శాలను అందిపుచ్చు కోవాలని చెప్పారు. కార్యక్రమంలో జాతీయ కౌన్సిలర్ సభ్యులు అమర్దీక్షిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్‌గౌడ్, జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జి శ్రీనివాస్, నల్లే నర్సప్ప, దండు, మాజీ అధ్యక్షులు జెగ్గిలి ఉసెనప్పరాఘవేంద్ర, నారాయణబట్, మాజీ ఎంపీటీసీ కొంకల్ వెంకటేష్, డీకే కిష్టప్ప, బిశంకరప్ప, బర్మాన్నోళ్ల సురేష్, శక్తి సింగ్, స్థానిక నాయకులు మల్లరెడ్డిగౌడ, గురువు మల్లేష్, జనార్దన్ సింగ్, ప్యాట్ల సిద్దప్ప, సచిన్ బాట్టీబాలప్ప, బూత్‌అధ్యక్షులు ఎర్మల్ హన్మేస్, గుండెల మహేష్, పల్లె రమేష్, గౌరీశంకర్, కుర్వ బాలరాజ్, బీరప్ప, రాజు పాల్గొన్నారు.

**బిజినేపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** అపర చాణక్యుడు, అజాత శత్రువు అయిన వాజ్‌పేయి తన పాలనా దక్షతతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బిజెపి మండల అధ్యక్షులు గుమ్మకొండ భూషయ్య అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలోపూర్వ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. స్టేట్ కౌన్సిల్ మెంబర్ నారాయణ చారి మాట్లాడుతూ వాజ్‌పేయి మూడుసార్లు ప్రధానిగా దేశానికి సేవలు అందించారని అన్నారు . ఫోక్రాన్ అణు పరీక్షలు, పాకిస్తాన్‌తో స్నేహహస్తం, కార్గిల్ యుద్ధం వంటివి వాజ్‌పేయి హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మొర్చా జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, సీనియర్ నాయకులు సురంపల్లి సుధాకర్, రఘుబాబు, ప్రధాన కార్యదర్శులు జిబాలస్వామి, కడారి క్రిష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీరాములు కార్యకర్తలు పర్వతాలు, క్రిష్ణ, గుంటి మల్లేష్, కరుణాకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**మాగనూర్, డిసెంబరు 25 ప్రభాతవవార్త:** మండల్ కేంద్రం లో అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలు మండల అధ్యక్షులు జి.నారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రత్న అవార్డు గ్రహీత జీవితాన్ని దేశానికే అంకితం చేసిన దేశ మాజీ ప్రధాని భారత రత్న శ్రీ అటల్ బీహారి వాజపేయి 100 వ జయంతి శుభాకాం క్షలు తెలుపుకోవడం సంతోషంగాఉందన్నారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు జయనందు రెడ్డి, ఓబీసీ జిల్లా జనరల్ సెక్రెటరీ వాకిటి మల్లేష్, సీనియర్ నాయకులు ప్రజారి ప్రభు, వెంకటేష్, వెంకటేష్‌చారి, యువ మోర్చా నాయకులు భారత్ కుమార్, సుమంత్ కాడేచూర్, రవి, నర్సి ములు నరేష్, అఖిల్, శంకర్, కనకప్ప, నరేందర్ భూత్ కమిటీ అధ్యక్షులు వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్ డిసెంబరు25 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్య క్షుడు డి.నారాయణ అన్నారు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా బుధవారం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం యువ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో అయ్యప్ప దేవాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ బీజేపీవ్యవస్థాపకులు మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ ఏ.బి.వాజ్పేయి చేతుల మీదుగా పురుడు పోసుకున్న బిజెపి నేడు దేశంలో 70 రాష్ట్రాలలో అధికారంలో ఉందని వాజ్పేయి ఆశయ సాధనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 ట్రిపుల్ తలాక్ మహిళా రిజర్వేషన్ బిల్లు అమల్లోకి తీసుకొచ్చి వాజ్పేయి ఆశయాలను సాధ్యం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి, వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పురుషోత్తంరెడ్డి, బి శ్రీశైలం జిల్లా నాయకులు బి కుమారస్వామి, ఏసీతారాములు మని వర్ధన్, గోపీనాథ్ యాదవ్ ,రాజశేఖర్ గౌడ్, కృష్ణ గౌడ్, ఎండిఖలీల్ పట్టణ నాయకులు బచ్చురాము, సూగురు రాములు, రాయన్న, ఎద్దుల రాజు, భూపతిగౌడ్, నవీన్ చారి, రవి పాల్గొన్నారు.

**అమరచింత డిసెంబరు 25 ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి జయంతి వేడుకలు బుధవారం అమరచింత మండల కేంద్రంలోని బిజెపి ఆధ్వర్యంలో బిజెపిజండా కట్టదగ్గర అటల్ బీహార్ వాజ్పేయి చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మెరువ రాజు బిజెపి పట్టణ అధ్యక్షులు, క్యామ భాస్కర్ బిజెపి జిల్లా కార్యదర్శి, మరాఠీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ దేశంలో విస్తరించిందని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని వారు అన్నారు. అనం తరం ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల శ్రీనివాస్ యాదవ్ ,తిరుమల లడ్డు సత్యనారాయణ ,ఒగ్గు పాండు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథంకు జిల్లా నేతల పరామర్శ


నిమ్స్ ఆస్పత్రిలో మాజీ ఎంపీ మంద జగన్నాథంను పరామర్శించిన గద్వాల జడ్పీ మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య

**ఇటిక్యాల, డిసెంబరు 25 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ పార్ల మెంటు మాజీ ఎంపీ మంద జగన్నాథం అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న నేతలు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీఎంపీ రాములు, మాజీ ఐపీఎస్ అధికారి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గద్వాల మాజీ జెడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య ఆయనను నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలన్నారు.

## పైప్‌లైన్ మరమ్మతు కారణంగా
### పేటకు మిషన్ భగీరథ తాగునీరు నిలిపివేత


మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ అయిన దృశ్యం

**నారాయణపేట టౌన్, డిసెంబరు25 ప్రభాతవార్త:** నారాయణ పేట పట్టణానికి త్రాగునీరు అందించే మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌కు సింగారం చౌరస్తా దగ్గర లీకేజీ ఏర్పడినందువల్ల పట్టణానికి తాగునీరు సరఫరాలో మూడు రోజులు 26,27, 28 తేదీలలో తాగునీరు సరఫరా చేయడం వీలు పడదని పైప్‌లైన్ మరమ్మతు అయ్యేవరకు పట్టణ ప్రజలు సహకరిం చాలని పురపాలక సంఘం కమిషనర్ నారాయణపేట అన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లీకేజీ నివారణ పను లు మున్సిపల్ ఇంజనీర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగు తున్నాయన్నారు. సాధ్యమైనంత త్వరలో త్రాగునీటి సరఫరా పునరుద్ధరణకై ప్రయత్నం చేస్తున్నామన్నారు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

## దశదిన కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**జడ్చర్ల, డిసెంబరు25 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ యువ నాయకులు సంతోష్‌చారి మాతృ మూర్తి పెండ్యాల హేమలత గత పది రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆత్మ శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు.

## ఎదురులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ

● బిజెపి మండల అధ్యక్షుడు గుమ్మకొండ భూషయ్య


నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీలతో బిజెపి నాయకులు

**బిజినేపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** రెండు సీట్ల నుండి 303 స్థానాలకుఎదిగి భారతీయ జనతా పార్టీ ఎదురులేని శక్తిగా అనితర సాధ్య పయనం చేస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు గుమ్మకొండ భూషయ్య అన్నారు. నంది వడ్డేమాన్ గ్రామంలో బుధవారం బూత్ కమిటీల ఏర్పాటు లో పాల్గొని మాట్లాడారు. భూషయ్య మాట్లాడుతూ కులమతాలకు అతీతం గా శరవేగంతో పథకాల అమలు జరుగు తుందన్నారు. భారత్ ను 2030నాటికి ప్రపంచంలో ఆర్థికంగా 3వస్థానంలో నిలబె ట్టడం, రామమందిర నిర్మాణం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, పేద కుటుంబాలన్నిటికీ గ్యాస్ కనెక్షన్లు, ప్రతి ఇంటికీ టాయిలెట్లు, తాగునీటి సదుపాయం కల్పించడం జరిగిందన్నా రు. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నెన్నో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు చేపట్టిన సర్వేల్లో అంతకు ముందున్న ఎందరో ప్రము ఖులను వెనుకకు నెట్టి, ప్రథముడిగా నిలవడమనేది దేశ ప్రజ లకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికా రులు ఊరుకొండ రఘుబాబు మండల ప్రధాన కార్యదర్శులు జి. బాలస్వామి, కడారి క్రిష్ణ, జిల్లా సీనియర్ నాయకులు సూరంపల్లి సుధాకర్, అస్కని రమేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీరాములు నంబి లక్ష్మీ కాంత్, గుంటి మల్లేష్, డి మూర్తి, శేఖర్, ఉరుమీది దస్తగిరి కార్యకర్తలు బాలకృష్ణ, కరుణాకర్, దినేష్, కసరి కేశవులు, ఓం బాబు, శ్రీను, అంజి, మిద్యాల సైదులు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## 14వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

**నారాయణపేట టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద చేపట్టిన సమ్మె బుధ వారంతో 14వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులంతా నల్ల దుస్తులు ధరించి తమ నిరసన తెలిపారు. సమ్మెనుద్దేశించి జాక్ అధ్యక్షుడు ఎల్లాగౌడ్ మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులపై ప్రభుత్వం కనికరించకపోవడం దారు ణం అన్నారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు కొనసాగిస్తా మన్నారు. ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోరికలు కోరడం లేదని గత రెండు దశాబ్దాలుగా తక్కువ జీతాలతో పనిచేస్తున్నామని ఇప్ప టికైనా ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి మాన్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నేటి ధర్నా శిబిరాన్ని పిటడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయ లక్ష్మి, పివైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్, టియుసిఐ జిల్లా కార్యదర్శి నర్సింహా, పిటడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మిలు సంఘీభావంతెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రా ములు, గౌరమ్మ, విజయ, శివకుమార్, రాజు, మహిపాల్, అల్తాఫ్ ,మహేశ్వరి, లక్ష్మి, రాములు, మనోహర్, రవి, కృష్ణ కుమార్, శశికాంత్‌రెడ్డి పెద్దఎత్తున సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని వాజ్ పేయి సేవలు మరువలేనివి

**వెల్దండ, డిసెంబరు 25 ప్రభాతవార్త:** భారతరత్న వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు మరువ లేనివని రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ చంద్రశేఖర్ జి. అన్నారు. వెల్దండ మండలం కుప్ప గండ్ల గ్రామంలో 100వ జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ చంద్రశేఖర్ జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిలు పాల్గొని గ్రామ మాజీ సర్పంచ్ మట్ట శారదమ్మతో కలిసి వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారాకు గ్రామాలకు రోడ్లు వేసిన ఘనత వాజ్ పేయికి దక్కుతుందని, దేశాన్ని ఆయుధాపరంగా ఎంతో శక్తివంతంగా తయారుచేసి శత్రుదేశాలను గడగడలాడించరని, వాజ్‌పేయి అడుగుజాడల్లో మనమం దరం నడుద్దామన్నారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జివై. శేఖర్‌రెడ్డి, హరిప్రసాద్, రామచంద్రారెడ్డి, దుర్గాప్ర సాద్, మండల పార్టీఅధ్యక్షులు కురుమిద్దె యాదగిరి, మట్ట పరమేష్‌గౌడ్, జంగయ్యయాదవ్, తాటికొండ కృష్ణారెడ్డి, జూలూరుబాలస్వామి, శశిధర్‌రెడ్డి, నరేష్‌చారి, అభిలాష్, శ్రీనివాసచారి, శ్రీశైలం ముదిరాజ్, విష్ణు గౌడ్ తదితరులు ఉన్నారు.


వాజపేయి విగ్రహావిష్కరణ చేస్తున్న దృశ్యం

## గొర్రెల దొంగల అరెస్టు

**మక్తల్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ సమీపంలోని దండు శివారులో ఇటీవల గొర్రెలను దొంగి లించిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ జి.చంద్రశేఖర్, ఎస్సై వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. బుధవారం మక్తల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో వారు మాట్లా డుతూ ఈనెల 21న పట్టణానికి చెందిన పెద్ద సాబెన్న కు సంబంధించిన 15 గొర్రెలను నిందితులు దొంగిలించినట్లు తెలిపారు. అలాగే మరుసటి రోజు కురువ శివలింగప్ప గొర్రెల మంద దగ్గరకు కూడా గొర్రెలు దొంగలించడానికి ప్రయత్నించి, విఫలమై అక్కడ నుంచి పారిపోవడం జరిగింద న్నారు. ఈ రెండు ఘటనలపై బాధితులఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా కర్ణాటకలోని యాదగిరి జిల్లా జింకేరి తండాకు చెందిన రమ్యఅలియాస్ హనుమంత జాదవ్, బలి చక్రవర్తి తండాకు చెందిన బసప్ప రాథోడ్‌అలియాస్‌బసప్ప, కిరప్పచౌహన్ అలియాస్ బీరప్పలు ముగ్గురు కలిసి దొంగత నాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి బుధవారం అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరి వద్ద నుంచి 15 గొర్రెలనుస్వాధీనం చేసుకొని కేసునమోదు చేసి నిందితులను రిమాండ్‌కి పంపినట్లు తెలిపారు.


మాట్లాడుతున్న ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి

## జనార్ధన్‌రెడ్డికి ఘన నివాళి

**కొత్తకోట డిసెంబరు 25 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జనార్ధన్‌రెడ్డి (దొర) 85వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వారి కుమారుడు అమర్ రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం గ్రామంలో ఉన్న మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈ కార్య క్రమానికి పలువురు పాల్గొని నివాళ్లు అర్పిం చారు. ఈ సందర్భంగా అమర్ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామానికి మా వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. మానాన్న జ్ఞాపకార్థం ఎన్నో అభివృద్ధికి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. అదే విధంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై జనార్దన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం గ్రామస్తులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, శరత్ రెడ్డి, ముస్తఫా, గిన్నె శ్రీనివాస్ రెడ్డి, గోకరయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జనార్ధన్‌రెడ్డి చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలువండి

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**వెల్దండ, డిసెంబరు 25 ప్రభాతవార్త:** భారతదేశ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయి శతజయంతి వేడుకల సందర్భంగా వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో వివిధ యువజన సంఘా లు, బిజెపి నాయకులు, లయన్స్ క్లబ్‌ఆఫ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, జోన్ చైర్మన్ సంపతి జనార్దన్‌రెడ్డితో కలిసి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచారి, రీజి యన్ చైర్మన్ తెప్ప శ్రీను మాట్లాడుతూ ఆరోగ్య వంతులైన యువతి, యువకులు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తాన్ని కేవలము ధాత్రుత్యము ద్వారానే లభిస్తుందని, రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువతీ యువకులను ఆయన అభినందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమన గల్లు గ్రామీణ ప్రాంతాల్లో చేసే సేవా కార్యక్రమాలు చాలా గొప్పవని, పేద ప్రజలు సేవా కార్య క్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో 40 మంది యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు తెలి పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సంపతి జనార్దన్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, రక్తదాన శిబిరక్యాంప్ చైర్మన్ మట్ట మదన్‌గౌడ్, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ వై.శేఖర్ రెడ్డి, హరిప్రసాద్, మట్ట పరమేష్ గౌడ్, కురుమిద్ద యాదగిరితోపాటు తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న దృశ్యం

## గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

● మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**అడ్డాకుల, డిసెంబరు 25 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రం లో ఈ నెల 14వ తేదీ నుండి ప్రారంభమైన స్పాన్సర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి తండ్రి మద్దూరి సత్యనారాయణరెడ్డి స్మారకార్థం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నేటితో ముగిసింది. ముగింపు వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి క్రికెట్ పోటీలలో దాదాపు 44 జట్టు టీంలు పోటీ పడగా ఉత్కంఠ భరితంగా సాగిన హోరహోరి పోరులో అత్యంత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచిన అడ్డాకుల జట్టు టీం గెలుపొందింది. వారికి రూ.30 వేల నగదు ప్రోత్సాహం అందించి ట్రోఫీ బహు మతులు అందజేశారు ద్వితీయ స్థానం రన్నర్ గా నిలిచిన పెద్ద మందడి టీం జట్టు వారికి రూ.20 వేల నగదు ప్రోత్సాహం అందించి బహుమతులు అందజేసిన మాజీఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావలని ఆకాంక్షించారు. ప్రస్తు త పోటీ ప్రపంచంలో క్రీడలపై ఆసక్తి కనబరచాలని యువత క్రీడలలో రాణించాలని అన్నారు క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరకదారుఢ్యం, ఏకాగ్రత లభిస్తోందని అన్నారు గెలుపోట ములు సమానంగా స్వీకరించాలని అన్నారు. గెలుపొందిన విజేతల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మాజీ జెడ్పిటిసి నల్ల మది రాజశేఖర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరీ, మండల నాయకులు గోద జయన్న గౌడ్, విజయ్‌కుమార్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, రాజునాయక్, గంగిరెడ్డి, పొన్నకల్ కృష్ణయ్య, కదిరె శ్రీనివాస్ యాదవ్, యాదయ్య, బొడ్డు రమేష్, కోటాల రాజేందర్, మహేష్ యాదవ్, జహంగీర్ గోరీ, రాము వివిధ గ్రామాల నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

**వెల్దండ, డిసెంబరు 25 ప్రభాతవార్త:** వెల్దండ మండలం రాచూరు తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ కేస్లీ కుమారుడు రవినాయక్ మంగళవారం మృతి చెందాడు. మృతుని కుటుం బాన్ని బుధవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామ ర్శించి మృతదేహానికి పూల మాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, పర్వత్‌రెడ్డి, సంజీవ్‌యాదవ్, శ్రీధర్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్ నారాయణనాయక్ తదితరులు ఉన్నారు.

## శ్రీఉరుకుంద స్వామి రైస్‌మిల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

**గద్వాల డిసెంబరు 25 ప్రభాతవార్త:** బుధవారం గద్వాల నియో జకవర్గం గట్టు మండలం కేంద్రంలోని నూతన శ్రీ ఉరుకుంద స్వామి రైస్ మిల్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సందర్శిం చారు. ఎమ్మెల్యే రైస్ మిల్లు ను సందర్శించి పరిశీలించడం జరిగిం ది. రైస్ మిల్ యజమాని అంబుష్ ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్‌వెంకటేష్, మాజీఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీ రామ కృష్ణ నాయుడు, కౌన్సిలర్ మురళి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రామకృష్ణారెడ్డి, నాయకులు మోహన్ గౌడ్, రాజాప్ప గౌడ్ , రాజప్ప, సంతోష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శం : ఎమ్మెల్యేలు



క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



చిన్నారులతో కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**కల్వకుర్తి, డిసెంబరు25 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పలు చర్చ్‌లలో బుధవారం కిస్మిస్ పండుగ సందర్భంగా పలు చర్చ్‌లలో పాల్గొన్న ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ సంబరాల లలో పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్‌శుభా కాంక్షలుతెలిపారు.ఆనంతరం ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నారని, ముఖ్యంగా క్రైస్తవ సోదరుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారి సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. క్రిస్మస్ వేడుకలకు హజరైన ఎమ్మెల్యేను క్రైస్తవ సోదరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, సుదర్శన్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మిరియాల శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ్ కుమార్‌యాదవ్,ఏజాస్, సైదులు,పుస్తకాల రాహుల్, అలీ, రమాకాంత్‌రెడ్డి, క్రిస్మస్ నిర్వహణ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు ఎమ్మెల్యే ఆత్మ కూరు మండలంలోని ఖానాపూర్ గ్రామంలో చర్చిలో పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ తోటి మానవులను ప్రేమించి ప్రేమ అనురాగాలు పంచితేనే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందని తద్వా రా గ్రామ స్థాయి నుండి దేశం అభివృద్ధి దిశలో పయనించగలుగుతుందని ఏసుక్రీస్తు బోధించిన బోధనలను ప్రతి ఒక్కరూ పఠనం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రపంచానికి శాంతి దూతగా ఉన్నటువంటి ఏసుక్రీస్తు బోధనలు ద్వారానే సుఖ సంతోషాలతో జీవించగలుగుతామని విషయాన్ని గుర్తించిప్రతి ఒక్కరూ ప్రేమానురాగాలను పంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మఖ్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా ఖానాపూర్ గ్రామ క్రైస్తవ సోదరులు చిన్నయ్య రవికుమార్ తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 25 ప్రభాతవార్త :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా

న్,నాయకులు గోవిందు,ధర్మ నాయుడు, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, మన్యం రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర,డిసెంబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్రలోని చర్చిలో బుధవారం జరిగిన క్రిస్మస్ పర్వదిన వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రైస్తవసోదరులకు ఎమ్మెల్యే పండుగ శుభాకాంక్షలు తెలిపారు.వచ్చిన ఆహుతులకు చర్చిలో ఘనంగా సన్మా నించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్ కుమార్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి,నాయకులు రాంపండు,వేణుగోపాల్‌రెడ్డి,చంద్రమౌళి,జవహార్,తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** క్రిస్మస్ సందర్భంగా బుధవారం మండలంలోని అన్ని గ్రా మాల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చర్చిలను విద్యుద్దీపాలంకరణతో, క్రిస్టమస్ ట్రీల తో ప్రత్యేకంగా అలంక రించారు. చిన్న పెద్ద శాంత క్లాస్ వేషధారణతో సందడి చేస్తూ కనిపించారు. పలు ప్రార్థన మందిరాల్లో క్రీస్తు జననాన్ని వివరించేలా బొమ్మలతో ఏర్పాటు

అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరిం చుకొని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కానాయపల్లి గ్రామంలో బేతేస్తా ప్రార్థన మందిరంలో దైవ సేవకులు జానయ్య క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అలాగే క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మె ల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రావుల సురేంద్రనాథ్ రెడ్డి సంఘస్తులకు క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. అదేవిదంగా సీనియర్ న్యాయవాది రావుల శంకర్ రెడ్డి సంఘ సభ్యులకు స్వీట్లు, కేక్ ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా సాయంత్రం మిరాసిపల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, గోకరయ్య, సాయిరెడ్డి, కానాయపల్లి పాస్టర్‌శాస్త్రి, సంఘసభ్యులు ఇమ్మాని యెల్,కుర్మయ్య, ఇశ్రాయిల్, ధనుష్, ప్రభుదాస్, మిక్సన్,బోజ్జన్న, మురళి, మాసన్న, రవి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**ఇందిరనగర్ కాలనీలో:** కల్వకుర్తి పట్టణంలోని ఇందిరనగర్ కాలనీలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఫాస్టర్ అమృతపూడి ఇశ్రాయేలు ఆధ్వ ర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాస్టర్ అమృతపూడి ఇశ్రాయేలు మాట్లాడుతూ మానవళి అంతా సుఖ సంతోశాలతో ఉండాలని, ధర్మాన్ని ఆచరించే వారికి ధైర్యం మెండుగా ఉంటుందనడానికి ఏసుక్రీస్తు జీవితమే ఆదర్శమని పేర్కొన్నారు. ధర్మం కోసమే పెద్దలను ప్రశ్నించి సిలువ ఎక్కారని, భయపడకుండా తన సువార్త ను ఎంతో సాహసం, సహనంతో ప్రవర్తించారని,క్షామ,కరుణ,ప్రేమ, త్యాగ మనేవి మానవ జీవితానికి అవసరమన్నారు. వాటిని పాటించాలని సూచిం చిన ఏసుక్రీస్తు బోధనలను అందరు ఆదరించాలన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులకు క్రిస్మస్‌శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాదము, పాండు,పేతరు,రాజు,చంద్రయ్య,యాకోబు,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ, డిసెంబరు 25 ప్రభాతవార్త:** వెల్దండ మండలంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలతోపాటు మండల కేంద్రంలోని క్రైస్తవులు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవులు కొత్త దుస్తులు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.చర్చిపాస్టర్లు దైవసందేశాన్ని అందిం చారు ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేశారు. మండల కేంద్రంలో చెందినజంగిలి ఆనంద్‌చర్చిలో వృద్ధులకుచీరలను పంపిణీ చేశారు. కార్యక్ర



చిన్నారులతో కేక్ కట్ చేయిస్తున్న చర్చి సభ్యులు



క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకుంటున్న సోదరులు

**మక్తల్, డిసెంబరు25 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో స్థానిక ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. నిరు పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి,పట్టణ అధ్యక్షులు రవికుమార్, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

**ఇటిక్యాల, డిసెంబరు 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గ్రామాలలో బుధవారం ఏసుక్రీస్తు జననం పురస్కరించుకొని క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుండి బుధ వారం ఉదయం సాయంత్రం వేళలో కొత్త దుస్తులు ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే కేక్ కట్ చేసి పాటలు పాడుకొని బైబిల్ సందేహం ద్వారా ఏసుక్రీస్తును ఆరాధించారు. ఇదే సందర్భంగా కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి గ్రామంలో గల చర్చికి వెళ్లి క్రైస్తవులకు క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. అలాగే అల్లంపూర్ నియోజకవర్గ ఉమ్మడి ఇటిక్యాల మండల క్రైస్తవులకు కాంగ్రెస్ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు



చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జి.మదుసూన్‌రెడ్డి

మంలోపాస్టర్స్ లాజర్,జాషువాకృపానందంతోపాటు క్రైస్తవులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్, డిసెంబరు 25 ప్రభాతవార్త:** డీసీసీ మీడియా సెల్ కన్వీనర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సీజే బెనహర్ ఆధ్వర్యంలో బుధ వారం క్రిస్టియన్ కాలనీలోని తన నివాసంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. సీజే బెనహర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్ ఏసుపాదం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ఏపీ.మిథున్ రెడ్డి సిరాజ్ ఖాద్రీ, బి.సన్నీ రాజ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు డిసెంబరు 25 ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా శాంతి సహనం సృద్భావంతో ఏదైనా సాధించవచ్చని ఏసుక్రీస్తు బోధనలో నిరూపించగలుగు తున్నాయని మఖ్తల్ నియోజకవర్గం సభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు

వనపర్తి పట్టణంలోని కల్వరి టౌన్ చర్చి లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా కల్వరి టౌన్ చర్చ్ పాస్టర్ జాన్ రాజు ఏసుక్రీస్తు జననము గురించి బోధిస్తూ సువార్త ప్రకటించారు, అంతకుముందు ఉద యం వనపర్తి పట్టణంలోని నర్సింగాయపల్లి దగ్గర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు, అనంతరం క్రైస్తవులందరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమంలో కల్వరి టౌన్ చర్చ్ పాస్టర్ జాన్ రాజ్, చర్చి సెక్రటరీ గంధం ప్రసాద్, డి యాకోబు, కే కేశవులు, జాన్ మార్క్, గిద్యోను, గంధం పరంజ్యోతి, డీ జాను, డి రవికుమార్, జీడి ప్రభాకర్, గంధం భాస్కర్, గంధం రంగస్వామి, అరుణ్,గంధం రాజు, గంధం దాసు, టీచర్ ప్రసాద్, జీ రవి,గొర్ల దాసు, పాస్టర్ అమ్మ గ్రేస్ జాన్, రజిని, సువర్ణ,రేణుక, సుగుణ,కమల, బాలేశ్వరమ్మ,బాలమణి,జయమ్మ, ఇందిరా, లతా, ఏమి మా, క్రిస్మస్ కేక్ కట్ చేసి హ్యాపీ హ్యాపీ క్రిస్మస్ మేరీ మేరీ క్రిస్మస్ అని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**గద్వాల డిసెంబరు 25 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎం.బీ చర్చిలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిస్సహాయుల పట్ల కరుణ, అవధులులేని త్యాగం, శాంతియుత జీవనం క్రీస్తు జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నతమైన సందేశాలు క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్ప టికీ సన్మార్గంలోనే నడిపిస్తాయన్నారు. ఏసుప్రభు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర రైతాంగం, గద్వాల రైతులు, ప్రజలు వ్యాపారస్తులు, విద్యా, వైద్య, అన్నిరంగాలలో నియోజకవర్గంఅభివృద్ధి చెందాలని ప్రజలందరూ సుఖసం తోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల జీవించా లని మనస్ఫూర్తిగా ప్రభువుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మాజీ వైస్‌ఎంపీపీ రామకృష్ణ నాయుడు,కౌన్సిలర్ మురళి, రిజ్వా

చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. క్రైస్తవులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఏసు క్రీస్తును కీర్తిస్తూ పలు గీతాలా పలనతో అలరించారు.నృత్యాలు చేస్తూ చిన్నారులు ఆకట్టుకున్నారు. పాస్టర్ క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండగ జరుపుకుని ఎంతో పవిత్రంగా భావిస్తారని చెప్పారు. జీసస్ జన్మించి నేటికి రెండువేల ఏళ్లు దాటినా కరుణామ యుడుగానూ, దయామ యుడుగానూ క్రైస్తవులతో ఆరాధనలను అందు కుంటున్నాడని వివరించారు. కార్యక్రమంలో బెతెస్తా గాస్పెల్ ఎంబి చర్చిలో చర్చ్ ఫౌండర్ సిపి సైమన్, సంఘ పెద్ద సిఆర్ సుధాకర్, సంఘ సభ్యులు దినకర్, జయరాజ్, బాలరాజు, జేపూ. భాను, నవీన్, వివిధ గ్రామాల వారు పాల్గొన్నారు.

**పెబ్బేరు డిసెంబరు 25 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం బునియదిపూర్ గ్రామంలో బుధవారం రోజు ఘనంగా క్రిస్మస్ వేడుకలు ప్రత్యేక ప్రార్థనలు చేసి, కేక్ కటింగ్ నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బునియాదిపురం గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసి డెంట్, గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్ సాగర్ క్రిస్మస్ పండుగ శుభాకాం క్షలు తెలిపారు. ఏసుప్రభు బోధనలు శాంతి, ప్రేమ, సహనం ఎప్పటికి అనుసరణీయమని అన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషంతో, ఆనంద ఉత్సవాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని ఆకాంక్షించారు క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని వారు పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని కరుణ, ప్రేమ క్షమా, సహనం, దాతృతం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మనవాళ్ళకి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వెంకటేష్ సాగర్, గోవిందమ్మ, నాయకులు ఆంజనేయులు, మల్లేష్ యాదవ్, తిరుపతయ్య, శ్యామ్, ఎల్లస్వామి, మహేష్, సుగురు శివయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోట డిసెంబరు 25 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో



చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**నాగర్‌కర్నూల్‌లో:** క్రిస్టమస్ పండుగ సందర్భంగా వారం రోజుల క్రితమే చర్చిని ముస్తాబు చేశారు. గత మూడు రోజుల నుండి ప్రతిరోజు రాత్రిపూట క్రీస్తు పుట్టుకను గురించి పాటల ద్వారా ఇంటింటికి తిరుగుతూ శుభాకాం క్షలు తెలిపారు. ముందుగా చర్చిలో దేవాది దేవున్ని పాటల ద్వారా మహిమ పరిచారు. దేవుని వాక్యపదేశము చేయడానికి ముఖ్య ప్రసంగీకులుగా హైద రాబాదు నుండి డాక్టర్ రెవరెండ్, విజయ్ భూషణంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 120ఏళ్ల చరిత్ర గలఈ ఎంబీచర్చిలో వాక్యోపదేశం చేయడము దేవాదిదేవుని కృప మాత్రమే అని అన్నారు. చర్చికి విచ్చేసిన క్రైస్తవులనుఉద్దేశించి మాట్లాడుతూ క్రిస్టమస్ అంటే జగత్ రక్షకుడు ఉదయించుట,క్రీస్తును ఆరాధించడమన్నారు.ప్రతి ఒక్క క్రైస్తవుడు లోకాను సారమైన వాటికిప్రాధాన్యత ఇవ్వకుండా, భయ భక్తులతో ప్రభువైన క్రీస్తును ఆరాధించాలన్నారు.అనంతరం క్రిస్టమస్ కేక్ కట్ చేసిఒకరికొకరు తినిపిం చుకొని శుభాకాంక్షలు తెలిపారు.చర్చి చైర్మన్ శి.సంపత్ కుమార్, సెక్రటరీ విజయ్‌కుమార్,సంఘ పెద్దలుబీఎన్.ఏలియా,కేఎస్‌జోసెఫ్, యవ్వనస్తులు, క్రైస్తవ సోదర, సోదరీమణులు సుమారు 500 మంది పాల్గొన్నారు.



కానాయపల్లిలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న సభ్యులు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



క్రిస్మస్ వేడుకల్లో ఫాస్టర్ అమృతపూడి ఇశ్రాయేలు, క్రైస్తవ సోదరులు

# విశ్వకర్మ మహాసభను విజయవంతం చేద్దాం

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ జిల్లా అధ్యక్షులు వెంకటయ్య చారి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త :** విశ్వకర్మల సమస్యలపై ఈనెల 26 శుక్రవారం రోజు హైదరా బాద్ కొత్తపేటలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ఆధ్వ ర్యంలో జరిగే అఖిలభారత విశ్వకర్మ మహాసభను విజయవంతం చేయాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య చారి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మోనప్ప గుట్ట దగ్గర విశ్వ కర్మ సంఘం ముఖ్య నాయకుల సమా



విశ్వకర్మ మహాసభ పోస్టర్‌ను విడుదల చేసిన దృశ్యం

వేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని ప్రతి మండలం, గ్రామాల నుండి విశ్వకర్మ సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విశ్వకర్మ సభ్యులంతా ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. విశ్వకర్మలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఐక్యంగా ఉండి పోరాటం చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు. విశ్వకర్మ మహాసభకు తరలి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో రాజన్న చారి, నాగేంద్ర చారి, గోవింద్ చారి, శరణప్ప చారి, దేవనంద చారి, రాఘవేంద్ర చారి, శ్రీనివాస్ చారి, రాజు చారి, ఆంజనేయులు చారి, తదితరులు పాల్గొన్నారు.

# 27న కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ గద్వాలకు రాక

**గద్వాల డిసెంబరు 25 ప్రభాతవార్త :** కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈనెల 27న జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి రానున్నారు. నీతి అయోగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గట్టు మండలం ఎంపిక కావడంతో ఆ మండలంలో కేంద్ర ప్రభుత్వం పథకాల పనితీరును పరిశీలిం చేందుకు హోం మంత్రి బండి సంజయ్ రానున్నట్లు అధికారులు తెలిపారు. గట్టుమండలం అక్షరా



శ్యతలో,అభివృద్ధిలో దేశంలోనే అత్యంత వెనుక బడిన ప్రాంతంగా గుర్తిం పబడింది. ప్రధాని నరేంద్ర మోదీ 545 పార్లమెంట్ నియోజక వర్గాల పరిధిలో అత్యంత వెనుకబడి ఉన్న మండలాలను గుర్తించి విద్య, వైద్య, విద్యుత్ రహదారులతో పాటు మరో 8 రంగాలలో అభివృద్ధి చేయాలనే లక్ష్యం తో ఎంపిక చేశారు. అందులో భాగంగా ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలను పరిశీలించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు చెందిన హోమ్ మంత్రి బండి సంజయ ని దక్షిణ భారత దేశానికి ఇంచార్జి గా నియ మించారు. అందులో భాగంగా హోం మంత్రిబండి సంజయ్ శుక్రవారం గద్వా లకు వస్తున్నారు. కేంద్ర హోమ్ మంత్రి గద్వాల, గట్టుకు వస్తుండటంతో జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్డీఓ అధికారులు ఏర్పాట్లలో బిజీ అయ్యారు. బండి సంజయ్ కేంద్ర హోం శాఖ మంత్రి కావడంతోపోలీసులు భారీ ఎత్తున్న బందోబస్తు చర్యలు చేపడుతున్నారు.

# ఎంబి వార్కంటిన్ మెమోరియల్ చర్చ్ ప్రహరిగోడ నిర్మాణానికి భూమి పూజ

**కల్వకుర్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఎంబి మెమోరియల్ చర్చ్ భవనానికి రూ.5 లక్షల నిధులతో ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చ్‌ల అభివృద్ధికి, క్రైస్తవ సోదర సోదరీమణులు శుభాకాంక్షలు తెలిపారు. వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్,కాంగ్రెస్ నాయకులు, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

